2. పెంటకుప్పమీఁద పడియున్న యీ నీచ – మంటి పురుగులను లేవనెత్తి = మింటిపై ఘనులతోఁ గూర్చుండఁజేయ నీ – మంటి కేతెంచె మన – వంటి దేహము దాల్చి ॥ఎంత॥
3. ద్రాక్షారసపు మధురమును మించి యీ ప్రేమ – సాక్షాత్తుగా మనపయినుండగా – ఈ క్షితినా ప్రేమ ద్రాక్షారసముకంటె – దీక్షగవేడి యపేక్షింపతగునాహా ॥ఎంత॥
4. మనలను ప్రేమించి తన ప్రాణమిచ్చిన – ఘనుఁడా కాశమునుండి మరలి వచ్చి = మన దైన్యదేహమును తనరూపముకు మార్చి – కొనిపోయి తన రాజ్యమును మనకీయును ॥ఎంత॥
5. గట్టిగ మనమునం దిట్టి నిరీక్షణ – పెట్టియున్న సత్ క్రైస్తవులూ ప్రభు = డెట్టివాఁడొ మనమునట్టి వారుగ ప్రభుని – కట్టడలను మదిని బెట్టియుందము వేడ్క ॥నెంత॥

– చదలవాడ జకర్యా

## 65 *The Love of God*

1. దేవుని గొప్ప ప్రేమను
కలంబు తెల్పజాలదు
అత్యున్నత నక్షత్రమున్
అధోగతిన్ ఆవరించున్
నశించు జాతిన్ రక్షింపన్
సుతుని బంపెను –
పాపంబు నుండి పాపికి
విశ్రాంతి జూపెను.
॥దేవుని ప్రేమ సంపద
అపారమైనది
నిరంతరంబు నిల్చును
ప్రేమ సంగీతము॥
2. యుగాంతకాల మందున
భూరాజ్యముల్ నశించగా
యేసున్ నిరాకరించువారు
చావును కోరు వేళను
దేవుని ప్రేమ గెల్చును
అనంత జీవము –
నశించు వారి కాశ్రయంబు
ప్రేమ సందేశము.
3. సముద్రము సిరాతో నిండి
ఆకాశమె కాగితమై
కొమ్మల్లె కలంబులై
ప్రతి నరుండు కరణమై
దేవుని ప్రేమన్ చిత్రింపన్
సంద్రంబు యింకును
ఆకాశ వ్యాప్తి యంతయు
చాలక పోవును.

– అను: ఏ.బి. మాసిలామణి



## 66 *Love Divine, all love excelling*

1. దైవ ప్రేమ పృథ్విలోని
యన్నిటిని మించును
యేసు మాలో నివసించు
యది మా విముక్తియే
నీ కమూల్య ప్రేమ యుండు
నీవు దాసుల మైన మమ్ముఁ
గృపతో రక్షించుము.
2. మమ్ము సంరక్షించు శక్తి
నీకుండు, మా ప్రభువా
ఎన్నఁ డెన్నఁ డేని నీదు
సన్నిధిని బాయుము
నిన్ స్తుతించుచుండి మేము
సర్వదా సేవింతుము.
నిన్ బ్రార్థించి పూర్ణప్రేమ
మే మతిశయింతుము
3. క్రొత్తగా మమ్ము సృజించి
పాప మెల్లఁ బాపుము
మాకు స్వస్థత నొసంగి
గొప్ప రక్షఁ జూపుము
భక్తి యభివృద్ధి పొంది
స్వర్గమందుఁ జేరగా
వింత నొంది ప్రేమ స్తుతి
నీకర్పింతు మెప్పుడు.

– చార్లెస్ వెస్లీ

అను: ఎచ్. హెన్రి డేవిడ్

## 67 *How Great Thou Art*

1. శాశ్వతుడా! విస్మయమొంది నేను
నీ స్వంతహస్త సృష్టిజూడగా
నీ స్వరం విందున్ ఉరుములయందు
యేసు ప్రభూ నిన్నారాధింతును
॥ఓ రక్షకా! నీ స్తుతి పాడెదన్
నూరంతలన్ మహాదేవా
నా రక్షకా! నమస్కరింతునిన్
మారని యో మహాదేవా॥
2. వృక్షంబులందున్, అడవులలోనే
పక్షుల పాటలాలకింతును
తక్షణ మగ్రపర్వతంబు నుండి
అక్షులతో నీ మహిమ గందున్.
3. మహాదేవా! నీయేక పుత్రుండిలన్
నా హేయపాపముల్ భరించి, నా
సహాయుడై తా మరణించె నంచు
ఓహో! యాశ్చర్యపడి స్మరింతున్.
4. క్రీస్తు విజయార్భాటముతో వచ్చి
నీ స్థలమందు నన్ను జేర్చగా
నే స్థిరతుష్టితో సాష్టాంగపడి
నీ స్తుతి జేతునో మహాదేవా.

– కార్ల్ బోబెర్గ్

అను: ఏ. నేస్మిత్